క్లుప్తంగా

క్రమశిక్షణ అలవర్చుకునేందుకు కృషి చేయండి

చినగంజాం: విద్యను బోధించడంతో పాటు క్రమశిక్షణ అలవర్చుకునేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఏ. పూర్ణచంద్రరావు అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రమైన చినగంజాం మెయిన్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. పాఠశాలలోని ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం, ఉపాధ్యాయ సిబ్బంది, మధ్యాహ్న భోజనం పరిశీలించి బియ్యం నాణ్యత, మెనూ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

ఉల్లాసంగా ముగ్గుల పోటీలు

జె.పంగులూరు: మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆగస్టు 15 ను పురస్కరించుకొని, బాపట్ల కలెక్టర్ వెంకటమురళి ఆదేశాల మేరకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుమంత్ తెలిపారు. ఈ పోటీల్లో 15 మంది మహిళా జట్లు పోల్గొన్నాయి. జట్టుకు ముగ్గురు చొప్పున పోటీలకు ప్రాతినిధ్యం వహించారు. నూజిళ్ళపల్లి మహిళా జట్లు ప్రథమం, ద్వితీయ స్థానాలు గెలుచుకున్నాయి. పోటీలలో ఉన్నటువంటి ప్రతి మహిళకు పెన్నులు అందించారు.

సామూహిక అక్షరాభ్యాసం



నూతలపాడులో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సీడీపీఓ సుభద్ర, కార్యకర్తలు

పర్చూరు(చినగంజాం): సమాజంలో అక్షరాస్యత పెంచేందుకు అందరూ కృషి చేయాలని నూతలపాడు సర్పంచ్ చిన్నయ్య అన్నారు. మంగళవారం నూతలపాడు అంగన్ వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులను ఆటపాటలతో పాటు ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ నేరిృంచే విషయంలో శ్రద్ధ తీసుకోవాలని, పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని సూచించారు.

నేడు బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

యద్దనపూడి: మండల పరిధిలోని పోలూరు, వింజనంపాడు, గన్నవరం గ్రామాల్లో బుధవారం వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ రావూరి వేణుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటల నుండి జరిగే ఈ కార్యక్రమానికి మండలపార్టీ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

నీటితీరువా వసూళ్లు వేగవంతం చేయాలి

చీరాల టౌన్: గ్రామాల్లో ఉన్న పంట పొలాలకు సంబంధించిన నీటి తీరువా వసూళ్లను నెలాఖరు నాటికి పూర్తి చేయడంతో పాటుగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలోగా విచారించి పరిష్కరించాలని తహసీల్దార్ కుర్రా గోపీకృష్ణ సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో గ్రామ, పట్టణ రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. నీటి తీరువా రూ.46 లక్షలు వసూళ్లు లక్ష్యంగా గ్రామ రెవెన్యూ అధికారులు పనులు చేయాలన్నారు. అలానే ప్రజలకు సత్వరంగా ప్రభుత్వ సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఆర్‌ఐలు వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి



మంత్రి గొట్టిపాటికి వినతి పత్రాన్ని అందిస్తున్న విలేకరులు

మేదరమెట్ల: వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలంటూ కొరిశపాడు మండలంలోని జర్నలిస్టులు మంగళవారం విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ వెంకటమురళిని కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. జిల్లా అధ్యక్షుడు చెన్నుపాటి రాంబాబు, దుర్గాప్రసాద్, సుభాష్‌చంద్రబోస్, కృష్ణ, కార్తీక్, అనిల్, కొండలరావు, సింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు(అద్దంకి): జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సంతమాగులూరులో మంగళవారం వివిధ పత్రికలకు చెందిన విలేకరులు నినాదాలు చేశారు. తహసీల్దార్ కె. రవిబాబుకు వినతిపత్రం అందజేశారు.

కొత్త వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

కారంచేడు: గ్రామాల్లో సంచరించే కొత్త వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన మండల కేంద్రమైన కారంచేడు కాలువ సెంటర్ వద్ద ప్రజలతోను, ప్రయాణికులతోను మాట్లాడారు. కొత్త వ్యక్తుల సంచారంతో ప్రజలు అప్రమత్తంగా లేకుండా అనేక నేర కార్యకలాపాలు జరిగే ప్రమాదముందన్నారు.

ప్రమాదంలో బాల్యం

- అంగన్‌వాడీ చిన్నారులకు ఆడిటోరియం, రేకుల షెడ్డుల్లో చదువులు
- చిన్నపాటి వర్షానికే కారుతున్న వైనం
- పెచ్చులూడుతున్న శ్లాబులు
- నిలిచిన నూతన భవన నిర్మాణ పనులు



ఆడిటోరియంలో పెచ్చులూడుతున్న శ్లాబు



రేకుల షెడ్డులో నిర్వహిస్తున్న పంగులూరు అంగన్‌వాడీ కేంద్రం -4

జె.పంగులూరు:

పూర్వ ప్రాథమిక విద్య అభ్యసించే అంగన్‌వాడీ చిన్నారులకు రక్షణ లేకుండా పోతోంది. శిథిలమైన భవనాల కింద వారు దిక్కుమొక్కూ లేకుండా కాలం వెళ్లదీస్తున్నారు. మండల పరిధిలోని పంగులూరు అంబేడ్కర్ కాలనీలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఈ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంగులూరు-4 అంగన్‌వాడీ కేంద్రంలో 14 మంది చిన్నారులు, పంగులూరు-6 అంగన్‌వాడీ కేంద్రంలో 18 మంది చిన్నారులున్నారు. ఈ రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు లేవు. పంగులూరు -4 అంగన్‌వాడీ కేంద్రం ప్రాథమిక పాఠశాల, వంటశాలకు నిర్మించిన రేకుల షెడ్డులో పిల్లలకు చదువులు చెబుతున్నారు. పంగులూరు -6 అంగన్‌వాడీ కేంద్రం పాఠశాల ఆవరణలోని ఆడిటోరియంలో చిన్నారులకు పాఠాలు చెబుతున్నారు.

వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు

వర్షాకాలం వచ్చిందంటే అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ ఎంతో కష్టతరంగా మారింది. వరండాలో వర్షపు నీరు లోపలికి వస్తోంది. పాత భవనాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రంగా నిర్వహిస్తున్న ఆడిటోరియం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. పైన శ్లాబు పెచ్చులూడి కింద పడుతున్నాయి. చిన్నారులకు వంట చేయాలన్నా ఆయాలు తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నారులకు ఇచ్చే బాలామృతం, పిండి, గుడ్లు, బియ్యం నిల్వ చేయాలంటే గగనంగా మారింది.

8 సంత్సరాల క్రితం ప్రారంభించినా..

8 సంవత్సరాల క్రితం పంగులూరు అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవన నిర్మాణం చేపట్టారు. చేపట్టిన రెండు నెలల్లోనే పునాదిలోనే ఆగిపోయింది. అప్పటి నుంచి పంగులూరుకు అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనం నిర్మాణం జరగలేదు. ఇప్పటికైనా పంగులూరు అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.



ఆడిటోరియంలో నిర్వహిస్తున్న పంగులూరు అంగన్‌వాడీ కేంద్రం -6



ఆడిటోరియంలో చిన్నారుల కోసం వంట వండే గది

బాబును నమ్మితే మోసం గ్యారెంటీ!



వాడరేవులోలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు



28వ వార్డులో జరిగిన కార్యక్రమంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

చీరాల: సీఎం చంద్రబాబును నమ్మితే ప్రజలకు మోసం గ్యారెంటీగా జరుగుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. మంగళవారం సాయంత్రం చీరాల మండలం వాడరేవు, చీరాల మున్సిపాలిటీలోని 28వ వార్డులో బాబు ష్యూరిటీ...మోసం గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వహించారు. వెంకటేష్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అనే పథకాలతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలుపొందిందన్నారు. అనంతరం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం మాత్రం సర్వేలు, సాకుల పేరుతో అర్హులను కూడా అనర్హులుగా చూపించి పథకాలను దరిచేర్చడం లేదని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో వాడరేవులో రూ.482 కోట్లతో హార్బర్‌ను మంజూరు చేసి వాడరేవు గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక హామీలను తుంగలో తొక్కి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అనంతరం చంద్రబాబు మోసాలను తెలియజేసే క్యూఆర్ కోడ్ కలిగిన పత్రాలను ఆవిష్కరించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గవిని శ్రీనివాసరావు, చీరాల మండల పార్టీ అధ్యక్షుడు అద్దంకిరెడ్డి, అక్కల శ్రీనివాసరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, మచ్చా సువార్త, పిక్కి కాశీరావు, కావూరి రమణారెడ్డి, బిట్రా శ్రీనివాసరావు, పి.ధనుంజయ్, బోడపల్లి తాతారావు, సిరిపిల్లి శ్రీనుబాబు, ఎరిపిల్లి రాము, దబ్బుకూటి జగన్‌మోహన్‌రావు, జి.సుధాకర్, దేవరపల్లి కుమార్‌బాబు, కొమ్మనబోయిన గవాస్కర్, తేళ్ళ పెద్దరాంబాబు, ప్రవీణ్, చీరాల మండలంలోని పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

28వ వార్డులో..

మంగళవారం రాత్రి స్థానిక 28వ వార్డులో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ సభను నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ పట్టణ అధ్యక్షులు యాతం మేరిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో ఎన్నికల ముందు ఎన్నో పథకాలు ప్రకటించి ఎన్నికల తర్వాత వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్నారన్నారు. వార్డు కౌన్సిలర్ కీర్తి వెంకట్రావు, కౌన్సిలర్లు బత్తుల అనిల్, కంపా అరుణ్, కో–ఆప్షన్ మెంబర్ షేక్ కబీర్, బోయిన రాఘవ, కీర్తి శ్రీనివాసరావు, పీజే రవి, వి.సాయి. జాగ్గారావు, నాయని లక్ష్మణ, ఎ.భద్రయ్య, ఎ.శ్రీను, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, రాజు వెంకటేశ్వరరెడ్డి, చెల్లి బాబు, గోసాల అశోక్, నాయన అప్పన్న, పి.రమణ, నరసింహులు, భరత్, పార్టీ పట్టణ పరిధిలోని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అవగాహన



పందిళ్లపల్లిలో అవగాహన కల్పిస్తున్న శక్తి బృంద సభ్యులు



యద్దనపూడి: గుడ్ టచ్- బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై రత్నకుమారి

వేటపాలెం: విద్యార్థినిలు గుడ్‌టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై హరిబాబు అన్నారు. పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో చీరాల శక్తి బృందం ఆధ్వర్యంలో గుడ్‌టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ మహిళా సంబంధిత నేరాలు, బాల్య వివాహాల గురించి అవగాహన కలిగించారు. శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం లాంటిదని అన్నారు. వేటపాలెం ఎస్సై పి. జనార్దన్, ట్రైనీ ఎస్సై జగ్జీవన్ రావు, చీరా శక్తి సబ్ డివిజన్ టీం సభ్యులు ఏఎస్సై శివకుమారి, కె. సుబ్బారావు, లోకేశ్వరరావు, ధనలక్ష్మి, సునీత, హెచ్ఎం దీప్తి పాల్గొన్నారు.

యద్దనపూడి: ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ఉండాలని ఎస్సై రత్నకుమారి సూచించారు. మంగళవారం మండలంలోని అనంతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వగుడ్ టచ్–బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విపత్కర పరిస్థితుల్లో 100 లేదా 112 కి కాల్ చేయటం ద్వారా పోలీసుల సాయం పొందవచ్చని సూచించారు.

క్రమశిక్షణ అలవర్చుకునేందుకు కృషి చేయండి

చినగంజాం:

విద్యను బోధించడంతో పాటు క్రమశిక్షణ అలవర్చుకునేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఏ. పూర్ణచంద్రరావు అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రమైన చినగంజాం మెయిన్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. పాఠశాలలోని ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం, ఉపాధ్యాయ సిబ్బంది, మధ్యాహ్న భోజనం పరిశీలించి బియ్యం నాణ్యత, మెనూ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

ఎన్‌సీసీతో దేశభక్తి



ఎన్‌సీసీ సర్టిఫికెట్లు అందుకున్న స్కూలువిద్యార్థు

చీరాల రూరల్: ఎన్‌సీసీ సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా జేవియర్ అన్నారు. స్థానిక మరియమ్మ పేటలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్లో ఎన్‌సీసీ శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ×ఎ౯ సర్టిఫికెట్లను మంగళవారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా జేవియర్ మాట్లాడుతు విద్యార్థులు ఎన్‌సీసీలో చేరడం వలన మంచి క్రమ శిక్షణ అలవడుతుందని, శరీర దృఢత్వం పెంపొంది ఎంతో ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. ఆర్మీ, నావీ, విమానయాన, పోలీసు వంటి వాటిలో ఉద్యోగాలు పొందేందుకు రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని చెప్పారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎన్‌సీసీ ఆఫీసర్ గొర్ల గోపినాథ్ తెలిపారు. స్కూలు కరస్పాండెంట్ సిస్టర్ ట్రీసా, హవల్దార్ రమేష్, కార్యక్రమంలో స్కూలు అధ్యాపక సిబ్బంది పాల్గొని ఎన్‌సీసీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

బల్లికురవ: ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని.. ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలను పడవేయవద్దని డీఎల్ డీవో పద్మావతి కోరారు. మనమిత్ర, హర్‌ఘర్ తరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం బల్లికురవలో జరిగిన ర్యాలీ, మానవహారంలో పాల్గొన్నారు. పరిశుభ్రత లోపిస్తే వ్యాధులు సోకుతాయన్నారు. అనంతరం బల్లికురవలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. తహసీల్దార్ రవి నాయక్, ఎంపీడీఓ పాండురంగ స్వామి, డిప్యూటీ ఎంపీడీవో సుమతి స్థానిక నేతలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి చేయండి



మాట్లాడుతున్న ఎంఈఓ గోపి

యద్దనపూడి: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సమష్టిగా కృషి చేయాలని ఎంపీడీఓ షేక్ మహ్మద్ ఆఖీబ్ జావెద్ సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పులగం రజనీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్‌శాఖ ఏఈ మట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా రూ.78 వేలు సబ్సిడీ వస్తుందని.. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందే అవకాశం ఉందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చైతన్య మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద మండలంలో రూ.4.84 లక్షల నిధులతో అనంతవరం, పూనూరు, గన్నవరం, యద్దనపూడి గ్రామాల్లో పనులు ప్రారంభినట్లు తెలిపారు. ఐసీడీఎస్ సీడీపీఓ మాట్లాడుతూ మిషన్‌వాత్సల్య పథకం ద్వారా తల్లితండ్రి లేని చిన్నారులకు ప్రతి నెలా రూ.4 వేలు చొప్పున 18 సంవత్సరాల వరకు ఇస్తారని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అలాంటి వారిని గుర్తించి ఐసీడీఎస్ అధికారులకు తెలియజేయాలన్నారు. సమావేశానికి గత మూడు పర్యాయాలుగా ఆర్‌అండ్‌బీ అధికారులు గైర్హాజరవటంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీడీఓ సదరు అధికారులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. తహసీల్దారు రవికుమార్, ఎంఈఓ గోపి, ఏపీఎం వెంకట్రావు, వైద్యాధికారి శ్రీహర్ష, పంచాయతీరాజ్ ఏఈ ఆనందరావు, వ్యవసాయాధికారి కుమారి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంత మంది మృతులో తేల్చాలి



చందోలు రాజ్ కుమార్

జె.పంగులూరు: సత్యకృష్ణ గ్రానైట్ క్వారీలో జరిగిన ప్రమాదంలో ఎంత మంది మృతి చెందారో నిగ్గు తేల్చాలని రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి చందోలు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పంగులూరులో మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రమాదం జరిగిన రోజు 25 మంది పైనే కార్మికులు హాజరయ్యారని అక్కడి ప్రజలు చెబుతుంటే కేవలం 6 గురు మృతులే అని చూపించడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. క్వారీ యజమాని అధికార పార్టీకి సానుభూతి పరుడు కావడంతో అధికారులు మీనమేషాలు లెక్క పెడుతున్నారన్నారు. క్వారీ అనుమతులు దగ్గర నుంచి తవ్వకాల విషయంలో సత్యకృష్ణ క్వారీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సంగతి అధికారులను తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మడ్డిపడ్డాడు. ఎక్కువ మంది చనిపోయారని తెలియజేస్తున్న అధికారులు మాత్రం తక్కువే చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యకృష్ణ క్వారీ ప్రమాదం నిజానిజాలను తేల్చకపోతే పారదర్శకంగా విచారణ చేపట్టకపోతే రాబోయే రోజుల్లో ఆ ప్రాంతం ప్రజలతో కలిసి క్వారీ, మైనింగ్ కార్యాలయాలను ముట్టడి చేస్తామని చందోలు రాజ్‌కుమార్ హెచ్చరించాడు.

సీతారామాలయ ట్రస్టీగా రామసుబ్బారావు



సీతారామాలయ ట్రస్టీగా ప్రమాణం చేస్తున్న రామసుబ్బారావు

చినగంజాం: స్థానిక పురాతన సీతారామాలయ ట్రస్టీగా మోటుమర్రి రామసుబ్బారావు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక భావన్నారాయణ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి వేణుగోపాల్ రామసుబ్బారావుచే ప్రమాణ స్వీకారం చేయించారు. చినగంజాం గ్రామంలో అతి పురాతన దేవాలయంగా ప్రసిద్ధి చెందిన సీతారామాలయం శిథిలం కావడంతో ఇటీవల దానిని పూర్తిగా తొలగించారు. ఆలయ పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 2 కోట్లు మంజూరు చేయడంతో ఆలయం నిర్మించేందుకు భక్తులు పూనుకున్నారు. ఇందులో రూ. 1.33 కోట్లను ప్రభుత్వం అందజేస్తుండగా, రూ. 67 లక్షలు భక్తులు అందజేయనున్నారు. దేవాదాయ ఎగ్జిక్యూటివ్ అధికారి మీనిశెట్టి శ్రీనివాసరావు, వలివేట రామానుజం, పాదవీరయ్య, శ్రీహరి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలు బలోపేతం చేయాలి

- డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు

యద్దనపూడి: స్వయం సహాయక సంఘాల బలోపేతానికి గ్రామ సంఘాలు , వీఓఏలు పనిచేసి వారి అభివృద్ధికి పాటుపడాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘాలు, వీఓఏలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు బలోపేతానికి పాటుపడాలని, తీసుకున్న రుణాలు తిరిగి సకాలంలో చెల్లించే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు. అర్హత ఉన్న ప్రతి గ్రూపుకురుణాలు ఇప్పించాలన్నారు. స్త్రీ నిధి రికవరి శాతం పెంచాలని అలాగే ఆగిపోయిన గ్రూపులను పునరుద్ధరించాలని సిబ్బందికి సూచించారు. డీపీఎం ఎల్‌హెచ్ రవీంద్రబాబు, వెలుగు ఏపీఎం వెంకట్రావు, మహిళ మండల సమాఖ్య అధ్యక్షురాలు బత్తుల కృష్ణవేణి, వీఓఏలు, పాల్గొన్నారు.

పీ4 సర్వే త్వరగా పూర్తి చేయండి

చీరాల టౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అధికారులంతా పీ 4 సర్వేను త్వరగా పూర్తి చేసి వివరాలను త్వరగా అందించాలని చీరాల ఆర్డీవో తూమాటి చంద్రశేఖర నాయుడు సూచించారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో పీ4పై నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో ఆర్డీవో సమావేశాన్ని నిర్వహించారు. చీరాల మున్సిపాలిటీలోని 33 వార్డులు, చీరాల మండలంలోని 15 పంచాయతీలు, వేటపాలెంలోని 9 గ్రామ పంచాయతీల్లో నిరుపేదల వివరాలు, దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చే వారి వివరాలు, తదితర సర్వే జాబితాలపై తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్, ఇతర శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో చంద్రశేఖర నాయుడు మాట్లాడుతూ పీ4 సర్వే పక్కాగా చేయాలని, ప్రణాళికాబద్ధంగా పనిచేసి నివేదికలను వారంలోగా అధికారులు అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో పీ 4 చీరాల నియోజకవర్గంలో త్వరగా పూర్తి చేసి ముందంజలో ఉంచేందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. అలానే శాఖల వారీగా పెండింగ్ పనులు, చేయాల్సిన పనులపై ఆర్డీవో సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, అర్జీల విచారణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పనుల్లో ప్రగతి, ప్రజల పట్ల జవాబుదారీగా పనిచేస్తే మంచి పేరు వస్తుందని అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.గోపికృష్ణ, చీరాల, వేటపాలెం ఎంపీడీవోలు శివన్నారాయణ, రాజేష్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లతో ప్రమాదం



కారంచేడులో స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న కౌలు రైతు సంఘం



మార్టూరులో ధర్నా నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

కారంచేడు: పేద ప్రజల నెత్తిన భారం మోపేందుకు వినియోగించాలని చూస్తున్న ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల వ్యవస్థ ఈ కూటమి ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలోని కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన కారంచేడు కాలువ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ పాలనలో ఈ స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని, వాటిని పగులగొట్టి ఇప్పుడు అదే విధానం తీసుకురావడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఆనాడు ఇది జగన్ బినామీ కంపెనీగా అభివర్ణించిన కూటమి నేతలు.. మరి ఈ రోజు అది ఎవరి కంపెనీగా అనుకుని.. ఈ పద్ధతి తీసుకొస్తున్నారో సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. సంఘ నాయకులు పి. కొండయ్య, పి. శ్రీనివాసరావు, ఆవులమంద వెంకటేశ్వరరావు, అంకమరావు, హరినాథరావు, సుధీర్, రాజేష్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ప్రజాసంఘాల ధర్నా

మార్టూరు: విద్యుత్ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మార్టూరులో ధర్నా నిర్వహించారు. స్థానిక డీఈ కార్యాలయంలో నిర్వహించిన ధర్నాలో నాయకులు స్మార్ట్ మీటర్లను బిగించడం ఆపాలని, ట్రూ అప్ చార్జీలు, సర్ చార్జీలు తొలగించాలని డిమాండ్ చేశారు. సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని రైతులకు నిరంతరం తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయాలని వారు కోరారు. సబ్ ఇంజనీర్ హనుమంతరావుకు నాయకులు వినతి పత్రం అందజేశారు. కందిమళ్ళ రామ కోటేశ్వరరావు, బత్తుల హనుమంతరావు, వీరవల్లి కృష్ణమూర్తి, పాలెపు సాంబశివరావు, వై. రాంబాబు, సాంబశివరావు, మోహన్ రావు, బి. సూరిబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.